జై భవానీ.. జై శివాజీ

ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

మూసాపేట: కూకట్‌పల్లి జోన్ పరిధిలో సోమవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు కనులపండువగా నిర్వహించారు. శివాజీ చిత్రపటంతో ఉన్న కాషాయ జెండలను చేతబూని ర్యాలీలు నిర్వహించారు. కూడళ్లలోని శివాజీ మహరాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్వరాజ్య స్థాపన కోసం ఆయన చూపిన పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు.

◆ శివాజీ మరాఠా నవయువక మండలి ఆధ్వర్యంలో..

మూసాపేటలోని పాండురంగ స్వామి ఆలయంలో ఛత్రపతి శివాజీ మరాఠా నవయువక మండలి సిటీ ఉపాధ్యక్షుడు ఉమాకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బాబూరావు ముఖ్య అతిథిగా విచ్చేసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, నర్సింగ్‌రావు, బందప్పా, శివాజీ మరాఠా సభ్యులు విశ్వనాథ్, విఠల్, సతీష్, దుర్గేష్, నర్సింగ్, నాగ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

◆ మొఘలులకు ముచ్చెమటలు పట్టించిన యోధుడు..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని సోమవారం వీర్ శివాజీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నాయకులు మల్క కొమరయ్యతో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బైరంఖాన్ శిక్షణలో రాటుదేలిన శివాజీ తన యుద్ధ తంత్రాలతో బీజాపుర్, గోల్కొండ సుల్తానులు, మొఘలులకు ముచ్చెమటలు పట్టించారని గుర్తు చేశారు. తన గురువు సమర్థ రామదాసు, తల్లి జిజియా బాయి బోధనలతో హిందూ మత సంరక్షణకు కంకణం కట్టుకుని పోరాడారన్నారు. స్వశక్తితో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొఘలులను గడగడలాండించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీర్ శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

◆ శ్రీవివేకానందనగర్‌లో...

శ్రీవివేకానందనగర్‌లో శివాజీ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ సెక్రటరీ బొంత హరికృష్ణ, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు కమ్మరి రామకృష్ణ, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ ముదిరాజ్, నార్లపురం శ్రీనివాస్, బీజేపీ కార్యకర్తలు పూజారం, సుబోధ్ ఝ, రవికమార్‌యాదవ్, మనోజ్, రాజ్‌కుమార్ రాయ్, అలి పాండే, అదురం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ హిందూ జాతిని రక్షించిన నాయకుడు శివాజీ...

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట చౌరస్తాలో బీజేవైఎం నాయకులు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శివాజీ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'నా గమ్యం... నా గమనం హిందుత్వం' అని నినదించిన యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని అన్నారు. మహిళల పట్ల అపారమైన గౌరవం ఉండేదన్నారు. విదేశీ బానిసత్వం నుంచి హిందూ జాతిని రక్షించిన నాయకుడు ఒక్క శివాజీయే అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు రఘు రాజు, చింటు వర్మ, రమేష్, అజేయ్, కార్తీక్, ప్రీతం, కౌషిక్‌రెడ్డి, ప్రతామ్ బాను, సుమిత్, చందు, మహేష్, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

◆ ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ రోడ్ నం.1లో యోగేష్ ప్రభు, మాణిక్ హరిల ఆధ్వర్యంలో సోమవారం శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతరావు ముఖ్య అతిథిగా విచ్చేసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరి పేరు చెబితే శత్రువులు భయపడిపారిపోతారో.. ఎవరి పేరు చెబితే హిందూ మతంలో ఉత్సాహం ఉరకలెత్తుతుందో ఆయనే ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ధైర్య సాహసాలకు ఆయన నిలువెత్తు నిదర్శనమని అన్నారు



శివాజీ జయంతి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బాబూరావు, మరాఠా నవయువక నాయకులు

◆ శివాజీ మహరాజ్ చూపిన బాటలో యువత పయనించాలి

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో సోమవారం శివాజీ జయంతి వేడుకలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. భారత యువత శివాజీ మహరాజ్ చూపిన బాటలో పయనించాలన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తల్లి జిజియా బాయి మార్గదర్శకంలో ఎన్నో యుద్ధాలు చేసి విజయం సాధించారన్నారు. యుద్ధ తంత్రాల్లోను శివాజీ అనుసరించే విధానం శత్రువులకు అంతుబట్టని విధంగా సాగేదన్నారు. పటిష్టమైన సైన్యంతో పాటు నిఘా వ్యవస్థను కలిగి ఉండటమే కాకుండా ఆధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించారన్నారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎల్లం నాయుడు, సుభాష్, బాలు, రాజు, మహేష్, మహేందర్, విజయ్, చిట్టూ, విఠల్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొమరయ్య, వడ్డేపల్లి రాజేశ్వరరావు

◆ సనాతన ధర్మాన్ని కాపాడిన ధర్మయోగి

ఆల్విన్‌కాలనీ డివిజన్ జలకన్య పార్కు వద్ద రాహుల్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్‌లు పాల్గొని శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందుత్వమే ఏజెండాగా పని చేసి, సనాతన ధర్మాన్ని కాపాడిన ధర్మయోగి ఛత్రపతి శివాజీ అన్నారు. ఎంతో క్రమశిక్షణతో తల్లి జిజియాబాయ్ చెప్పిన మాటలను ఆచరణలో పెట్టి మాతృమూర్తికి గౌరవం ఇవ్వాలని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారావు, కుమార్‌చారి, రమేష్, బాలు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వివేకానందనగర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



హస్మత్‌పేట చౌరస్తాలో జరిగిన జయంతి వేడుకల్లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాశ్, నాయకులు



ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు, యోగేష్ ప్రభు, మాణిక్ హరి



ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాధవరం రంగారావు

నేడు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ఆల్విన్‌కాలనీ: సాయినగర్‌లోని సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వార్షికోత్సవం పురస్కరించుకొని ఉదయం 9గంటలకు పంచకుండాత్మక గురుకటాక్ష హోమం,10.30గంటలకు లక్ష పుష్పార్చన, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం,సాయంత్రం 6.30గంటలకు కోలాటముతో షిర్డి సాయిబాబాకు పల్లకి సేవ, రాత్రి 9 గంటలకు శేజ్‌హారతి వంటి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు ఎన్. కపిల్‌రాజు ఓ ప్రకటనలతో తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు వై. పవన్‌కుమార చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రిఫ్రెషర్ కోర్సు, రోబోటిక్స్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

బాలానగర్: జేఎన్‌టీయూలోని యూజీసీ మాలవ్య మిషన్ ఫర్ టీచర్ ట్రెనింగ్ సెంటర్‌లో రిఫ్రెషర్ కోర్సు, రోబోటిక్స్ అన్న అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించనున్నారు. యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆసక్తిగల ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వీసీ కట్టా నర్సింహారెడ్డి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ట్రెనింగ్ విభాగం డైరెక్టర్ డా. జీఎన్ శ్రీనివాస్ కన్వీనర్‌గా, సమన్వయకర్తలుగా మెకానికల్ డిపార్టుమెంట్ ప్రొ. డా. ఎస్ నాగశారద, అసిస్టెంట్ ప్రొ డా. జి. రవిలు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రోబోటిక్ ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరించారు. ఈ ప్రోగ్రాం 15 రోజులు పాటు ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు.

నేటి నుంచి లులు మాల్‌లో ఫ్లవర్ ఫెస్టివల్



మాల్‌లో ఏర్పాటు చేసిన రకరకాల పూల మొక్కలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని లులు మాల్‌లో ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నేటి నుంచి ఫ్లవర్ ఫెస్టివల్ ప్రారంభంకానుందని నిర్వాహకులు తెలిపారు. గార్డెనింగ్‌కు సంబంధించిన ఇంటరాక్టివ్ వర్కుషాప్‌తో పాటు పూల తోటలకు, టెర్రస్ గార్డెనింగ్‌కు అవసరమయ్యే రకరకాల ఉపకరణాలు, విత్తనాలు, మొక్కలను కూడా సందర్శకులు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. బొటానికల్ గార్డెన్‌ను మైమరపించే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్లవర్ ఫెస్టివల్ చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరినీ ఆహ్లాదపరుస్తుందన్నారు.

మహిళలకు కుట్టుమిషిన్ల పంపిణీ



మహిళలకు కుట్టుమిషిన్లను అందజేస్తున్న తూము నిఖిల్ కుమార్, జిల్లా గోపాల్

మూసాపేట: మూసాపేట డివిజన్‌లో ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టుమిషిన్‌లో శిక్షణ పూర్తి చేసుకుని.. సర్టిఫికెట్లు పొందిన మహిళలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేస్తున్న కుట్టుమిషిన్లను సోమవారం కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్‌కుమార్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్‌తో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా వారు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఖార్డు స్వచ్ఛంద సంస్థ ఉచితంగా శిక్షణ అందించి నేడు 200కు పైగా మిషిన్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్‌రావు, వేణు, బాలురావు, మనోజ్, తుకారాం, విష్ణు, రవిసింగ్, జైరాజ్, అరుణ్, శ్యామల, మంగమ్మ, రమాదేవి, సుజాత, శాంత, పద్మ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట - మేడారం ప్రత్యేక బస్సులు

జగద్గిరిగుట్ట: మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్‌పల్లి డీఎం ఇసాక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 19 బస్సులు, జాతర ముగిసే వరకు భక్తులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మేడారానికి వెళ్లే భక్తులు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

21న శివాలయం వార్షికోత్సవం

మోతీనగర్: వి.రామారావునగర్ స్నేహపురి కాలనీలో వేంచేసినయున్న వినాయక శివపార్వతుల ఆలయంలో ఈనెల 21 వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8.30గంటలకు స్వామివార్లకు విశేష పూజలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మార్చి 3నుంచి పోలియో చుక్కలు



సాక్షి, మేడ్చల్ జిల్లా: వచ్చేనెల 3వ తేదీ నుంచి 6 వరకు 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 3న బూత్‌స్థాయిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4 నుంచి 6 వరకు ఇంటింటికీ వెళ్లి ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హైరిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల్లో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూత్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే సంతృప్తి

బాలానగర్: ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని లయన్స్ క్లబ్ జోన్-320-బి చైర్‌పర్సన్ లయన్ తుమ్మల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం బాలానగర్‌లో పేద విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్‌ను అందజేశారు. వేసవి కాలంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. పేదలు నివసించే కాలనీలో ఓఆర్‌యస్ ప్యాకెట్స్‌ను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తుమ్మల శ్రీనివాసరావును బాలానగర్ క్లబ్ ఎలైట్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు దీపాకర్ భట్టాచార్య, అజిత్ నాయర్, దీపారాణి, మురళీధరన్ బాలన్, ఆకుల రమారావు, వినోద్, రాజేంద్ర ప్రసాద్, సాయిరాం, వెంకటేశం, రజనీజా, తదితరులు పాల్గొన్నారు.

భక్తితోనే ముక్తి



మోతీనగర్: భక్తితోనే ముక్తి లభిస్తుందని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి జీఏకే కృష్ణ, చైర్మన్ వీఎన్‌వీ సత్యనారాయణలు పేర్కొన్నారు. సోమవారం మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లోని ఆలయం ఆవరణలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాగడా హారతి, నిత్య ఆరాధణ, అలంకరణ, అర్చన, సాయిదత్త మూలమంత్ర ఆహ్వానం, సాయినాథునికి పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, మధ్యాహ్న హారతి, కలశ ఆరాధనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన వేడుకలు

మూసాపేట: కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ నివాసం వద్ద జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ మాట్లాడుతూ... మాధవరం కృష్ణారావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉంటూ కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ప్రజలకు మరింత సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, వేణు, బాబురావు, రమేష్ యాదవ్, మనోజ్,తుకారాం, విష్ణు, రవిసింగ్, జైరాజ్, అరుణ, పవన్, సత్యనారాయణ, వీరాచారి,రాము,నర్సింగ్, కాశీనాథ్, శ్యామల, మంగమ్మ, రమాదేవి, సుజాత, శాంత, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలోని హాస్టల్‌లో అన్నదానం...

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టిన రోజును పురస్కరించుకొని మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ సోమవారం బేగంపేటలోని అంధ హాస్టల్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం, సత్యనారాయణ, తూము నిఖిల్‌కుమార్, తుకారాం, విష్ణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా గోపాల్, తూము నిఖిల్‌కుమార్,కార్యకర్తలు

మున్సిపల్ కార్యాలయం వద్ద...

మూసాపేటలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టిన రోజును పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ బాబురావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, హరినాథ్, అనిత, బందప్ప, భాస్కర్, సుశీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో కార్మికులకు దుస్తుల పంపిణీ

ఓల్డ్ బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, కర్రె లావణ్య, మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, బాల్‌రాజు, కృష్ణారెడ్డి, మక్కాల సత్యనారాయణ, పోచయ్య, దండుగుల అశోక్, ఖాదీర్ లలితా, తదితరులు పాల్గొన్నారు.



బేగంపేటలోని హాస్టల్ విద్యార్థులకు అన్నదానం చేస్తున్న అంబటి శ్రీనివాస్



బీఆర్‌ఎస్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు



కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

అధ్యాపకులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

హెచ్‌సీయూ వీసీ ప్రొ.బీజేరావు

రాయదుర్గం: అధ్యాపకులు విద్యాబోధనలో ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు పేర్కొన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా బోధించాలన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలోని హెచ్‌ఆర్‌డీసీలో యూజీసీ-మాలవ్య మిషన్ టీచర్ ట్రెనింగ్ సెంటర్ (యూజీసీ - ఎంఎంటీటీసీ), టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటర్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్‌ల సహకారంతో ఫిజిక్స్ టీచర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యను అభివృద్ధి చేయడానికి కొత్తకొత్త మార్పులకు అనుగుణంగా బోధనలో మార్పులు తీసుకరావాలనే తపనతో యూజీసీ ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీఐఎఫ్ఆర్ ప్రతినిధులు ప్రొఫెసర్ ఎం కృష్ణమూర్తి, డాక్టర్ శిరీష్ పఠారే, స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ డీన్ ప్రొఫెసర్ కేజీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జి మనోజ్‌కుమార్, ఎంఎంటీటీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రకాశ్‌బాబు ప్రసంగించారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి





నిరసన తెలిపి డీసీకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ పలు డివిజన్లలో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఆదివారం అర్ధరాత్రి వాటిని తొలగించడంతో బీఆర్‌ఎస్ నాయకులు జీహెచ్‌ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై కొందరు జీహెచ్‌ఎంసీ అధికారులు ఆదివారం అర్ధరాత్రి వాటిని చించివేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను ఉంచి బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను మాత్రమే తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సదరు అధికారులపై చర్యలు తీసుకోకపోతే నిరసనకు దిగుతామన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం డీసీకి ఫిర్యాదు చేశారు.

27న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

సాక్షి, మేడ్చల్ జిల్లా: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ఈ నెల 20 నుంచి 27వ తేదీకి వాయిదా వేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి తెలిపారు. పరిపాలనా కారణాల వల్ల ఈ కీలకమైన కార్యక్రమాన్ని వాయిదా వేయాలని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 01-19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు నులిపురుగులను నిర్మూలించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మార్పును గమనించి సంబంధిత జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు సహకారం అందించాలని ఆయన అభ్యర్థించారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరిస్తే పని సులభమవుతుందని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 184 అర్జీలను కలెక్టర్‌తో సహా సంబంధిత జిల్లా అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీ సీటు బీజేపీదే

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

గచ్చిబౌలి: రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ళ ఎంపీ సీటు బీజేపీదేనని మాజీ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలోని మసీదుబండలో బీజేపీ చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాఘవేందర్‌రావు, రవీందర్‌రావు, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.